విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల

మెమెంటో అందజేస్తున్న కరస్పాండెంట్

ధర్పల్లి, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని లిటిల్ హార్ట్స్ పాఠశాల విద్యార్థులకు మంగళవారం ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో సత్తా చాటిన వారికి కరస్పాండెంట్ శ్రీకాంత్ మెమెంటోలను అందజేశారు.

పాఠశాలల్లో ప్రగతిపత్రాల అందజేత

భీమ్‌గల్, ఏప్రిల్ 23 : మండలంలోని ముచ్కూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వార్షిక పరీక్షల ప్రగతి పత్రాలను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో స్వామి పాల్గొని పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములవుతున్న గ్రామపెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. హెచ్ఎం దినేశ్ పాల్గొన్నారు.

మెడల్స్ ప్రదానం..

రెంజల్, ఏప్రిల్ 23 : మండలంలోని కందకుర్తి ఉర్దూ మీడియం జడ్పీ, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఆన్‌లైన్ ప్రొగ్రెస్ రిపోర్టులను హెచ్ఎంలు గంగాధర్, అబ్దుల్ కరీం అందజేశారు. మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలకు ఎంపికైనవారికి బంగారు, వెండి పతకాలను అందజేసినట్లు తెలిపారు.

పాఠశాలకు లక్ష విరాళం

మోర్తాడ్, ఏప్రిల్ 23: మండలంలోని పాలెం గ్రామంలో సుంకం రాములు, ఆండాలమ్మ స్మారకార్థం వారి కుమారుడు రాజేశ్వర్ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలకు రూ.లక్ష విరాళాన్ని మంగళవారం అందజేశారు. భవనానికి పెయింటింగ్‌తో పాటు కొత్త గేటు కోసం విరాళాన్ని ఇచ్చినట్లు హెచ్ఎం లక్ష్మీనర్సయ్య తెలిపారు. దాతను హెచ్ఎం, ఉపాధ్యాయులు సన్మానించారు.

నిజామాబాద్‌లో నిర్వహించిన శోభాయాత్ర సందర్భంగా భక్తులకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి గోవర్ధన్, గణేశ్‌గుప్తా, నీతూకిరణ్



వేల్పూర్‌లోని హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

ఘనంగా హనుమాన్ జయంతి

నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఏప్రిల్ 23: జిల్లావ్యాప్తంగా హనుమాన్ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మారుతీ మందిరాల్లో విశేష పూజలతోపాటు డోలోత్సవం, పల్లకీ సేవ తదితర కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆయా ఆలయ కమిటీలు, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా కేంద్రంతోపాటు పట్టణాలు, మండలకేంద్రాల్లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ శోభాయాత్రలు నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు అంజన్న ఆలయాలను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా కేంద్రంలోని గోల్ హనుమాన్, రోకడ్ హనుమాన్ ఆలయాలను బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే గణేశ్‌గుప్తా, మేయర్ నీతూకిరణ్, నాయకులు దర్శించుకున్నారు. శోభయాత్రలో పాల్గొన్న భక్తులకు జడ్పీ కార్యాలయం వద్ద మజ్జిగ, వాటర్ ప్యాకెట్లు, పండ్లు పంపిణీ చేశారు. అన్నదానంలో పాల్గొన్నారు.

భారీ పోలీసు భద్రత..

శోభయాత్రలో అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా సీపీ కల్మేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసు యంత్రాంగం భారీ భద్రత ఏర్పాట్లు చేసింది. డ్రోన్ల తోపాటు కెమెరాలతో నిఘా పెట్టి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించారు. ఏసీపీ రాజా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో సీఐలు, ఎస్సైలు, నాలుగు జిల్లాల సిబ్బంది బందోబస్తులో పాల్గొనారు.

శోభాయాత్రలో పాల్గొన్న ప్రముఖులు



తుంగినిలో జడ్పీ చైర్మన్ విఠల్‌రావు పూజలు..

రాంపూర్(డీ) గ్రామంలో అన్నదానం చేస్తున్న వీజీ గౌడ్

ఆర్మూర్‌లో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి పూజలు..

నిజామాబాద్ శోభాయాత్రలో జీవన్‌రెడ్డి, ధన్‌పాల్, అర్వింద్

సారంగాపూర్‌లో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్..

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Perumandla Srinivas Goud** S/o. Perumandla Yella Goud, Age 59 Yrs, Occ:Business, R/o.H.No.1-116/B, Sarangapur, Nizamabad (Borrower/Property holder) mortgage of the schedule referred property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

The Existing RCC Roofed Shop & House with Open Place bearing part of Municipal No.1-116, vide Assessment No.1046900317 situated at Sarangapur Village, Nizamabad Mandal and District, now merged in Muncipal Corporation, Nizamabad, under the Jurisidiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Gift Settlement Deed Document No.7267/2023 Dt.18.07.2023 SRO Nizamabad Rural)

Total Area 132.00 Sq.Yds or 110.36 Sq.Mtrs

RCC Roofed Plinth area 909.00 Sq.Fts

As Bounded by: North :: Bodhan Road **South ::** Open Place of Neighbours' **East ::** House on Part of Same Municipal No.(1-116) **West ::** House of Narayen Rao

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Nizamabad Branch-II, Dist.Nizamabad** agreed to accord Loan to **Rangu Jayasimha** S/o. Rangu Chandra Mouli, Aged 49 Yrs, Occ: Business, R/o. H.No.1-108, Makloor (V), Makloor (M), Nizamabad (Dist) (Borrower/Property holder) mortgage of the schedule referred plot property. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **5 days** of this notice. The objections raised afterwards shall be deemed to be 'Waived' and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.

Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Part of Open Plot No.200, as per G.P.L.P.No.6/95, lies in Sy.No.171/ఓ admeasuring 98.59 Sq.Yds equal to 82.44 Sq.Mtrs (Out of total 192.50 Sq.Yds) situated at Mubarak Nagar Village Shivar, Nizamabad Mandal and District, Now merged in Municipal Corporation, Nizamabad, under the jurisdiction of Regn.Sub Dist Nizamabad Rural and Regn.Dist Nizamabad (Subject matter of the Regd.Sale Deed Document No.14998/2019 Dt.16.12.2019 SRO Nizamabad Rural)

As Bounded by: North :: Part of Same Plot No.200 of Bodire Rajitha **South ::** Plot No.199 **East ::** 30'-0" wide Road **West ::** Open Place.

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

బూత్ నంబర్లు వేయిస్తున్న తహసీల్దార్

పోలింగ్ కేంద్రం పరిశీలన

చందూర్, ఏప్రిల్ 23 : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని తహసీల్దార్ శాంత మంగళవారం పరిశీలించారు. గదులకు బూత్ నంబర్లను రాయించారు.

ANDHRA PRADESH STATE FINANCIAL CORPORATION
(TELANGANA DIVISION)
Subash Nagar, Nizamabad, Ph.No. 08462-295727. Nizamabad Branch.
OFFICE SPACE FOR LEASE
Vacant space for office of **3,814 Sq. Feet** in **First Floor** situated at **APSFC building** bearing D.No.6-2-136, Opposite to ZillaParishad Office, Subhashnagar, Nizamabad. Interested parties may contact.
Place: Nizamabad — SENIOR BRANCH MANAGER
Date: 23.04.2024 — Contact No: **9848463466/9866384171**

హోరాహోరీగా కుస్తీ పోటీలు

కోటగిరి/రుద్రూర్, ఏప్రిల్ 23: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని కోటగిరి, కొల్లూర్, రుద్రూర్ మండలంలోని అంబం గ్రామాల్లో మంగళవారం కుస్తీ పోటీలు నిర్వహించారు. చుట్టుపక్కల మండలాలతో పాటు మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన మల్లయోధులు తరలివచ్చి పోటీల్లో పాల్గొన్నారు. కొల్లూర్‌లో చివరి కుస్తీలో గెలుపొందిన మహారాష్ట్ర మల్లయోధుడికి రూ.4వేల నగదు బహుమతిని అందజేశారు. గ్రామ పెద్దలు మాధవ్‌రావు, సంపత్, హరి, జగన్, వీడీసీ చైర్మన్ శానం పోశెట్టి, కార్యదర్శి కమ్మరి రవి, పట్టెపు రాములు, మంత్రి గంగారాం, అత్కూరి మహేశ్, మంత్రి నర్సయ్య, హన్మాండ్లు, తాహెర్, సాయిరెడ్డి, నాగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

మోస్రాలో నేడు..

మోస్రా (చందూర్), ఏప్రిల్ 23 : మోస్రా మండల కేంద్రంలో నేడు (బుధవారం) కుస్తీ పోటీలు నిర్వహించనున్నట్లు వీడీసీ చైర్మన్ సూరె సాయిలు, మాజీ చైర్మన్ రామకృష్ణ, గ్రామ పెద్దలు తెలిపారు.

కొల్లూర్ గ్రామంలో నిర్వహించిన కుస్తీ పోటీల్లో తలపడుతున్న మల్లయోధులు

సంక్షిప్తంగా..

30లోగా పీజీ రెగ్యులర్ పరీక్ష ఫీజు చెల్లించాలి

డిచ్‌పల్లి, ఏప్రిల్ 23 : టీయూ పరిధిలో పీజీ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదలైంది. ఎంఏ, ఎమ్మెస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంకాం, ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం ఐదేండ్ల ఇంటిగ్రేటెడ్ కోర్స్, ఏపీఈ/ఐఎంబీఏ/ఐపీసీహెచ్ 4వ, 6వ, 8వ, 10వ సెమిస్టర్ (థియరీ, ప్రాక్టికల్స్), ఎంబీఏ, ఎంసీఏ 4వ సెమిస్టర్, ఐఎంబీఏ 8వ, 10వ సెమిస్టర్ పరీక్ష ఫీజును ఈ నెల 30వ తేదీలోగా చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారిణి ఆచార్య ఎం.అరుణ సూచించారు. 100 రూపాయల అపరాధ రుసుముతో మే 6 వరకు చెల్లించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో పొందుపర్చామని తెలిపారు.

కూతురు, అల్లుడితో కలిసి.. మహిళ గంజాయి విక్రయం

వినాయకనగర్, ఏప్రిల్ 23: కూతురు, అల్లుడితో కలిసి గంజాయి దందా చేస్తున్న ఓ మహిళను ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నగరంలోని ఆటోనగర్‌లో మంగళవారం తనిఖీలు నిర్వహించి 1.25 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ దిలీప్ తెలిపిన వివరాల ప్రకారం.. షకీలా బీ అనే మహిళ కూతురు అస్మాతో కలిసి నాందెడ్‌లో గంజాయి కొనుగోలు చేసి చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారు చేస్తారు. వాటిని షకీలా అల్లుడు షేక్ వజీమ్ నగరంలోని పలు ప్రాంతాల్లో విక్రయిస్తాడని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. దాడుల్లో ఎస్సై మల్లేశ్ సిబ్బంది ప్రభాకర్, షబ్బీరుద్దీన్, సంగయ్య, ధారా సింగ్ పాల్గొన్నారు.

కలప వాహనం పట్టివేత

వినాయక్‌గర్, ఏప్రిల్ 23: నిజామాబాద్ రూరల్ మండల పరిధిలో అక్రమంగా కలప తరలిస్తున్న ట్రాలీ ఆటోను ఫారెస్టు సౌత్‌రేంజ్ ఆఫీసర్ రాధిక ఆధ్వర్యంలో పట్టుకున్నారు. బోర్గాం(పీ) గ్రామ శివారులో సోమవారం రాత్రి అనుమానాస్పదంగా కనిపించిన ఆటోను పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సిబ్బంది తనిఖీ చేశారు. ముదక్‌పల్లి ప్రాంతం నుంచి రూ.10వేల విలువ గల కలపను తరలిస్తున్నట్లు గుర్తించారు. నిందితులు ఆటోను అక్కడే వదిలేసి పారిపోగా, వాహనాన్ని సీజ్ చేసి ఫారెస్ట్ కార్యాలయానికి తరలించినట్లు అధికారులు తెలిపారు. నిందితులు కాల్పోల్ ఏరియాకు చెందినవారిగా గుర్తించామని తెలిపారు. దాడిలో సెక్షన్ ఆఫీసర్ సాయికృష్ణతోపాటు ఉదయ్, లింబాద్రి పాల్గొన్నారని ఎఫ్ఆర్‌వో రాధిక తెలిపారు.

దొంగకు దేహశుద్ధి..

ఆర్మూర్‌టౌన్, ఏప్రిల్ 23: పట్టణంలోని మున్నూర్ కాపు సంఘం కాలనీలో కొన్ని రోజులుగా చోరీలకు పాల్పడుతున్న ఓ దొంగను స్థానికులు మంగళవారం పట్టుకొని చితకబాదారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాలనీలో కొత్తగా నిర్మిస్తున్న ఇండ్ల దాబాలపైకి ఎక్కి ఓ దొంగ చోరీలకు పాల్పడుతున్నాడు. దీంతో దొంగను ఎలాగైనా పట్టుకోవడానికి స్థానికులు కాపలా కాస్తున్న క్రమంలో మంగళవారం తెల్లవారు జామున వారికి చిక్కాడు. దీంతో దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పజెప్పారు. పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్థానికులు కోరారు.

దాతకు సన్మానం

బాల్కొండ, ఏప్రిల్ 23 : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో హనుమాన్ ఆలయం చుట్టూ రూ.2 లక్షలతో రేకుల షెడ్డు నిర్మించిన దాత గుండేటి పెద్దోల్ల మోహన్‌రెడ్డిని మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా పంచాయతీ, గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు అనిల్, లింబారెడ్డి, గంగారెడ్డి, నగేశ్, ఆనంద్, సంజీవ్, రాజేందర్, శ్రీనివాస్, కిషన్, కిషన్‌గౌడ్, నవీన్‌గౌడ్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Central Bank of India
1911 से आपके लिए "केंद्रित" "CENTRAL" TO YOU SINCE 1911
లక్ష్మీబాయి ఛాంబర్స్, పూసలగల్లీ, నిజామాబాద్, మొబైల్: 6304903799

డిమాండ్ నోటీస్ (సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (ఇకమీదట "చట్టం"గా పిలువబడుతుంది)లోని సెక్షన్ 13(2) క్రింద)

దిగువ రుణగ్రహీతలు/హామీదారులు 1) M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్, G.P.No. 6-121, జన్నెపల్లి రోడ్డు, రైల్వే క్రాసింగ్, ఖానాపూర్ (గ్రా), నిజామాబాద్ మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని పార్టనర్స్ 2) శ్రీ కూన విశ్వనాథం (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 3) శ్రీ కూన చిన్న బాషయ్య (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన వెంకయ్య, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 4) శ్రీ కూన రమేష్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-2, హమాల్‌వాడి చౌరస్తా, నిజామాబాద్. 5) శ్రీ కూన రాజయ్య (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/3, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 6) శ్రీ కూన శ్రీనివాస్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-222/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 7) శ్రీమతి కూన వరలక్ష్మి (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) భర్త శ్రీ కూన రాజయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/3, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 8) శ్రీ కూన వెంకటేష్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన రాజయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 9) శ్రీమతి కూన సుజాత (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) భర్త శ్రీ కూన రమేష్, నివాసం: ఇం.నం. 6-8-2, హమాల్‌వాడి చౌరస్తా, నిజామాబాద్. 10) శ్రీమతి కూన సుజాత అలియాస్ చిన్న సుజాత (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) భర్త శ్రీ కూన శ్రీనివాస్, నివాసం: ఇం.నం. 6-8-222/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 11) శ్రీ కూన వేణుగోపాల్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) తండ్రి శ్రీ కూన విశ్వనాథం, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 12) శ్రీ కూన వంశీకృష్ణ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) తండ్రి శ్రీ కూన విశ్వనాథం, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్ గార్లు బ్యాంక్ నుండి వారు పొందిన రుణ సదుపాయాల యొక్క అసలు మరియు వడ్డీ తిరిగి చెల్లించుటలో విఫలమైనారని మరియు సదరు రుణాలు నిరర్థక ఆస్తులు (NPA)గా వర్గీకరించబడినవని ఇందుమూలంగా నోటీస్ ఇవ్వడమైనది. అట్టి నోటీసులు చివరిగా తెలిసిన వారి చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద వారికి జారీచేయబడినవి, కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చినవి, కావున వారికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా ఇందుమూలంగా తెలియజేయడమైనది.

రుణగ్రహీతలు/హామీదారులు/మరణించిన రుణగ్రహీత యొక్క న్యాయ వారసులు	ఆస్తుల వివరాలు/అమలు చేసే సెక్యూర్డ్ ఆస్తుల చిరునామా	నోటీస్ తేది	NPA తేది	బకాయి మొత్తం (నోటీసు తేదీ నాటికి)
1) M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్, G.P.No. 6-121, జన్నెపల్లి రోడ్డు, రైల్వే క్రాసింగ్, ఖానాపూర్ (గ్రా), నిజామాబాద్ మరియు ప్రాతినిధ్యం వహిస్తున్న దాని పార్టనర్స్ 2) శ్రీ కూన విశ్వనాథం (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 3) శ్రీ కూన చిన్న బాషయ్య (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన వెంకయ్య, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 4) శ్రీ కూన రమేష్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-2, హమాల్‌వాడి చౌరస్తా, నిజామాబాద్. 5) శ్రీ కూన రాజయ్య (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/3, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 6) శ్రీ కూన శ్రీనివాస్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, నివాసం: ఇం.నం. 6-8-222/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 7) శ్రీమతి కూన వరలక్ష్మి (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) భర్త శ్రీ కూన రాజయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/3, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 8) శ్రీ కూన వెంకటేష్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క పార్టనర్ అదేవిధంగా హామీదారు) తండ్రి శ్రీ కూన రాజయ్య, నివాసం: ఇం.నం. 6-9-78/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 9) శ్రీమతి కూన సుజాత (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) భర్త శ్రీ కూన రమేష్, నివాసం: ఇం.నం. 6-8-2, హమాల్‌వాడి చౌరస్తా, నిజామాబాద్. 10) శ్రీమతి కూన సుజాత అలియాస్ చిన్న సుజాత (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) భర్త శ్రీ కూన శ్రీనివాస్, నివాసం: ఇం.నం. 6-8-222/1, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 11) శ్రీ కూన వేణుగోపాల్ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) తండ్రి శ్రీ కూన విశ్వనాథం, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్. 12) శ్రీ కూన వంశీకృష్ణ (M/s. శేషాద్రి ఆగ్రో ఇండస్ట్రీస్ యొక్క హామీదారు) తండ్రి శ్రీ కూన విశ్వనాథం, నివాసం: ఇం.నం. 6-8-222, నాందేవ్‌వాడ, నిజామాబాద్.	1) **ఆస్తి యజమాని:** M/s. వెంకటాద్రి ఇండస్ట్రీస్, ప్రాతినిధ్యం వహిస్తున్న దాని పార్టనర్స్-శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్‌లోని, మండలం & జిల్లా నిజామాబాద్, ఖానాపూర్ గ్రామం వద్ద గల, ఎ. 1-18.44 గుంటలు (7071.24) చదరపు గజాలు లేదా 5912.26 చదరపు మీటర్లు విస్తీర్ణం, మండలం & జిల్లా నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నం.లు 893, 894, 895 & 896 యొక్క భాగంలో ఉన్న G.P.No. 6-121 గల M/s. వెంకటాద్రి ఇండస్ట్రీస్ అనే పేరు కలిగి ఉన్న ప్రస్తుతమున్న రైస్ మిల్, గోడౌన్, టిన్ షెడ్ మరియు ఆర్‌సిసి రూఫ్ ఆఫీస్ రూమ్ & ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి రూఫ్ రూమ్ 337.37 చదరపు అడుగులు, టిన్ షెడ్ రూఫ్ 10792.07 చదరపు అడుగులు మరియు టిన్ షీట్ షెడ్ రూమ్స్ 3868.50 చదరపు అడుగులు. **సరిహద్దులు: ఉత్తరం:** ఇందులో అన్ని పార్టీల యొక్క ప్రైవేట్ ఉమ్మడి దోవ, ఉమ్మడి దోవలో వారికి సంబంధించిన అవిభాజ్య వాటా అన్యాక్రాంత హక్కు కలదు. **దక్షిణం:** శెరోళ్ళ గాలయ్య యాదవ్ ఖాళీ భూమి ఆ తరువాత శ్రీ కూన చిన్న బాషయ్య & ఇతరుల భూమి, **తూర్పు:** M/s. పద్మావతి ఆగ్రో ఇండస్ట్రీస్ ఆస్తి, **పశ్చిమం:** రోడ్డు. 2) **ఆస్తి యజమాని:** శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్‌లోని, మండలం & జిల్లా నిజామాబాద్, అర్సపల్లి శివారులోని సర్వే నం.లు 294/A & 294/Ee యొక్క భాగంలో ఉన్న ఎ. 0-21.21 గుంటలు లేదా 2566.41 చదరపు గజాలు లేదా 2145.77 చదరపు మీటర్లు విస్తీర్ణపు భూమి. **సరిహద్దులు: ఉత్తరం:** రెండవ పార్టీ (కూన చిన్న బాషయ్య & ఇతరులు)కు కేటాయించిన షెడ్యూలు-"B-2" ఆస్తి, **దక్షిణం:** రైల్వే సరిహద్దు, **తూర్పు:** మొదటి పార్టీ (శ్రీమతి ఎల్. రాధాబాయి & మరొకరు)కు కేటాయించిన షెడ్యూలు - "A2"ఆస్తి, **పశ్చిమం:** శెరోళ్ళ గాలయ్య యాదవ్ ఖాళీ భూమి. 3) **ఆస్తి యజమాని:** శ్రీ కూన చిన్న బాషయ్య తండ్రి శ్రీ కూన వెంకయ్య, శ్రీ కూన రాజయ్య తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన విశ్వనాథం తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన శ్రీనివాస్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య, శ్రీ కూన రమేష్ తండ్రి శ్రీ కూన చిన్న బాషయ్య మరియు శ్రీమతి కూన వరలక్ష్మి భర్త శ్రీ కూన రాజయ్య. **ఆస్తి వివరణ:** ఖానాపూర్ గ్రామ పంచాయతీ పరిధి, రిజిస్ట్రేషన్ సబ్-జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్‌లోని, మండలం & జిల్లా నిజామాబాద్, ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నం.లు 893, 894, 895, 896 యొక్క భాగంలో, G.P.No. 6-121 గల, ఎ. 1-18.44 గుంటలు లేదా 7071.24 చదరపు గజాలు లేదా 5912.26 చదరపు మీటర్ల విస్తీర్ణపు ప్రస్తుతమున్న ఖాళీ స్థలం మొత్తం. **సరిహద్దులు: ఉత్తరం:** ఇందులో అన్ని పార్టీల యొక్క ప్రైవేట్ ఉమ్మడి దోవ, ఉమ్మడి దోవలో వారికి సంబంధించిన అవిభాజ్య వాటా అన్యాక్రాంత హక్కు కలదు. **దక్షిణం:** రెండవ పార్టీ (కూన చిన్న బాషయ